శ్రీ విజయసారథి పిక్చర్స్ (ప్రైవేట్) లిమిటెడ్ వారి
పూలమాల
నాగభూషణం ద్విపాత్రాభినయంతో
దర్శకత్వం
వసంతకుమారరెడ్డి
సంగీతం
ఘంటసాల

కథా సంగ్రహం

—★—

ఒక గ్రామం. ఆ గ్రామంలో కోటయ్య గౌరవమైన కుటుంబానికి చెందినవాడు. అతని ఆదర్శమైన ఇల్లాలు సీతమ్మ. ఆ రైతు దంపతులకు పదేండ్ల కుమారుడు, ఏడేండ్ల కుమార్తె ఉన్నారు. పరస్పరం మమతలు, అనురాగాలు పెనవేసుకున్న ఆ రైతు కుటుంబం ఏ చీకు చింతలేకుండ ఆ గ్రామంలో కాలం గడుపుతూంది.

విధి విచిత్రమైంది. ఎప్పుడేం జరుగుతుందో ఎవరు చెప్పలేరు. అంత మంచివాడైన కోటయ్య ఒక రోజున, సిటితగాదాలో ఆవేశానికి లోనై ఆ వూరి పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు పాలేర్ని కొడతాడు. అది ప్రమాదకరంగా విషమించి ఆ పాలేరు అనుకోకుండ ప్రాణాలు కోల్పోతాడు. ఇంకేముంది? ప్రశాంతంగా ఉండిన ఆ సంసారంలో పెనుతుఫాను లేస్తుంది. కోటయ్యమీద హత్యానేరం పడుతుంది. పన్నెండేళ్ళు కారాగారశిక్ష విధిస్తారు. భార్యా బిడ్డలు దిక్కులేని పక్షులైపోతారు.

జైలుకెళ్లిన కోటయ్య విడుదలై తన ఊరికి వెళ్ళి అక్కడ తన భార్యా బిడ్డల్ని కానక - పొలం ఇల్లు అమ్ముకొని పట్నం వెళ్ళారని తెలిసి తపించిపోయి వాళ్ళని వెదుక్కుంటూ పట్నం వెడతాడు. తిండీ తిప్పలులేక అల్లాడిపోతూ తనవాళ్ళకోసం వెయ్యి కళ్ళతో వెదుకుతాడు. కాని సముద్రంలాంటి మహా పట్నంలో వాళ్లను కనిపెట్టడం అంత సులభమా? వెదికివెదికి వేసారి చివరికి రోడ్డుమీద స్పృహతప్పి పడిపోతాడు. ఆ తరువాత కోటయ్యగతి ఏమౌతుంది? అతని భార్యా బిడ్డల్ని కలుసుకుంటాడా? పెరిగి పెద్దవాళ్లైన అతని సంతానం ఎలా రూపొందుతారు? ఇవన్నీ తెరమీద చూసి తెలుసుకుంటారు కదూ!

★

పాటలు : గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ
తస్మైశ్రీ గురవేనమః

ఈ పూలమాలే నీ పాదసేవకు
ఈ చరణ దాసి అర్పించు కానుక –॥–
నా హృదయ మనెడి దేవాలయమున
నా ప్రేమ జ్యోతే కర్పూర హారతి
॥ఈ పూలమాలే॥

ఏడేడు లోకాల నీ నామస్మరణె
సంసార జలధిని దాటించు నావ
వ్యసనాల మునిగెడు మానవకోటికి
చల్లని నీ చూపె వెలలేని పెన్నిధి
॥ఈ పూలమాలే॥

ఏ ఆదరము లేక ఏ దారి కనరాక
నీ పాదములె నమ్మి నిన్నే స్తుతించేము
మా పూజ లంది
మా యందు దయయుంచి
మము బ్రోవ రావయ్య దేవాదిదేవా
॥ఈ పూలమాలే॥

పద్యం

కలడందురు దీనులయెడ
కలడందురు పరమయోగి-
గణములపాలన్
కలడందు రన్ని దిశలను
కలడు కలండనెడువాడు కలడో–లేడో

)-❀❀ : ❀❀-(

3 డ్యాన్స్ డ్రామా

సరిమురిపాల మొలకలు, సరసాల గిలకలు,
భోగాల చిలకలు మేమే
విరుల విలుకాని ములుకులు మేమే

(కోరస్) విరుల విలుకాని ములుకులు మేమే
॥సరిమురిపాల॥

తొలసారి వలపులు తేమా
చిరునగవులు విరబోయు ప్రేమా
॥తొలసారి॥

సొగసైన పూల జాణ
విరబోసే తేనె సోనా
హాయీ మేమేగా

(కోరస్) హాయీ మేమేగా
సరిమురిపాల మొలకలు, సరసాల
గిలకలు, భోగాల చిలకలు మేమే
విరుల విలుకాని ములుకులు మేమే

రాక్షసుడు: ఆ! హా! హా!... fight
మా పాలి ఇలవేల్పు నీవే
అనురాగాలు రాగాలు నీవే ॥మాపాలి॥

యువరాజు :- ధరలోని అందములన్ని
సురసీమా మాధురులన్ని
నీ మోము సరిగావేదేవి ॥ధరలోని॥

సరిమురిపాల మొలకలు, సరసాల
గిలకలు, భోగాల చిలకలు మేమే
విరుల విలుకాని ములుకులు మేమే

ఈ పూలమాలే నీ పాద సేవకు
ఈ చరణదాసి అర్పించు కానుక
॥యీ పూలమాలే॥

నా హృదయమనెడి దేవాలయమున॥
నా ప్రేమ జ్యోతే కర్పూర హారతి
॥యీ పూలమాలే॥

ఏ నాడు చేసిన ఏ నోము ఫలమో
ఈ నాడు ఈ రీతి నీ దాననైతి॥
ఇక నీదు నవ్వుల చల్లని వెలుగుల
విరిసే పూవై కురిసేను తేనె
॥యీ పూలమాలే॥

వినువీధి విహరించు నెలవంక నీవై
నెలవంక కౌగిట తారవు నీవై॥
నవచంద్ర కాంతుల
నవ నవ నీషుల
పన్నీటి సోనల సోలేము హాయిగా
ఈ పూలమాలే నీ ప్రేమ పాటకు
నీ ప్రణయవేదు అర్పించు కాన్క
పూదోట వికసించు పూబంతి నీవై
పూబంతి వెదజల్లు పరిమళము నీవై
॥పూదోట వికసించు॥

ఇహమే భువియై
యుగమే క్షణమై
ఆనంద డోలిక తేలేము హాయిగా
॥యీ పూలమాలే॥

ఈ పూలమాలే నీ ప్రేమ పాటకు
నీ ప్రణయవేదు అర్పించు కాన్క
ఈ పూలమాలే...నీ పాద సేవకు
ఈ చరణదాసి అర్పించు కానుక...

గున్నమావి కొమ్మన కులికే చిలకమ్మ
అల్లరింక మాని వేగరావమ్మ –॥–

మల్లెపొదల మాటున మురిసే చెలికాడా
మాయలన్ని మాని మరలిపోవయ్యా –॥–

ల ల లా లా ల లా
ల ల లా ల లా

కొండగాలి తాకిడుల పులకించె మనసు
సెలయేటి కెరటాల పరవశించె తనువు–॥–

చిలిపి తనము మాని గడుసు తనము వదలి
తీయని నీ కౌగిట మరపించు నన్నిక
॥గున్నమావి కొమ్మనా॥

కొంటె కొంటె మాటల కవ్వించకు నామది
తుంటరి నీ వేషాలు నా దగ్గర కాదులే–॥–

తీతీయని ఆశల మైమఱపే మమతల
కన్నెపడుచు హృదయాన్ని వేధించక
మరలి పో
॥మల్లెపొదల॥

మనల జూచి గువ్వజంట - పాట పాడె
యింపుగా
మయ్యూరపు నెమలిజంట - నాట్యమాడె
సొంపుగా

మరుమల్లెలు చిరునవ్వుల
ఆశీస్సుల నందించె
చిరుగాలులు మురిపెమున
సుస్వాగత మొసగెను

6 తెలుసుకో తమ్ముడూ కిటుకు తెలుసుకో
బతుకు తెరువు చూపించే కిటుకు ॥తెలుసుకో॥
కొంపలు కూలిస్తేనే కోటీశ్వరుడౌతావు

నలుగురినీ తిడితేనే నాయకుడౌతావు
మాయలు నేరిస్తేనే మంచి పదవి కొస్తావు -॥-
సొరకాయలు కోస్తేనే గొప్పవాడి వౌతావు
॥తెలుసుకో॥

పదవి డబ్బూ వుంటే బ్రతుకే ఒక స్వర్గం
బ్రాందీ విస్కీ కొడితే చెప్పలేని ఆనందం
పాపం పుణ్యం అంటే పడిపోతావ్ గోతిలో -॥-
టక్కు టమారాలే ఈ కాలపు విద్యలోయ్
॥తెలుసుకో॥

జాకీలకు ఆశపెట్టి జాక్‌పాట్స్ కొట్టూ
నైట్‌క్లబ్ నడిపించి నలుగురి జేబులు కొట్టూ
ప్రజాసేవ పేరు చెప్పి వేల కొద్ది రాబట్టు
పరులకు టోపీ వేసి డబ్బు మూట కట్టు
॥తెలుసుకో॥

పద్యం

7 నా మది అంధకార మాయె। నల్గురిలో
నగుబాటులాయె, మా
ప్రేమలతా కుంజములు। పెనుసుడిగాలికి
కూలిపోయె. నే
నేమి యెరుంగనయ్య। నను। ఈ గతి గాసిలజేయ
న్యాయమా?
రామ। గుణాభిరామా। అబలన్ శరణంటిని. నన్ను
గావుమా!

8 ఏ జన్మ చేసిన ఏ కర్మ ఫలమో
ఈ నాడు ఈ రీతి ఏకాకినైతి -॥-
యికనీదు దయయె, యీ దీనురాలికి
యీ జీవితాన బంగారు వెలుగు
॥ఈ పూలమాలే॥

బ్రతుకంత ఎనలేని పెనుచీకటాయె
కలలన్ని చెలరేగి పెనుగాలి కలిసె -॥-
మిగిలేను ఇలలోన కన్నీటి కడలి
దరిజేర్చు భారమె ఇక నీది దేవా -॥-
ఈ పూలమాలే నీ పాద సేవకు యీ
చరణదాసీ అర్పించు కానుక

విడుదల: ఆంధ్ర: అపరాజిత, సీడెడ్: నటేశ్
నైజామ్: S.N.A.P.

తా రా గ ణం

కృష్ణంరాజు - చంద్రకళ
నాగభూషణం ద్విపాత్రాభినయం
ముక్కామల-రమణారెడ్డి-డా॥ రమేష్-కోళ్ళ
సత్యం - మాస్టర్ శివానంద్ - చంద్రు - సుబ్బారెడ్డి-
రత్నశ్రీ-సుబ్రహ్మణ్యం-వసుంధర - నిర్మలారావు-
వి. దేవి-శ్రీ వాణి-విజయగౌరి-సావిత్రి-విజయలీల.

అ తి థి న టు లు

రాజ్‌బాబు - రమాప్రభ - నాగరాజు
రేలంగి - అల్లు రామలింగయ్య.

మ రి యు, నూ త న న టు లు

బేబి కల్ప - శ్రీకాంత్ అండ్ తోలేటి.

సాం కే తి క ని పు ణు లు

మాటలు : వడ్డాది
సంగీతం : పద్మశ్రీ ఘంటసాల & పామర్తి
ప్లేబాక్ : ఘంటసాల, జానకి, శారద,
మాధవపెద్ది, పట్టాభి & రమేష్
డ్యాన్సులు : వేణుగోపాల్
కళ : గొడగాన్కర్ & ప్రకాశరావు
కాస్ట్యూమ్స్ : గోపాలకృష్ణ & రాజు

మేకప్ : పీతాంబరం, భద్రయ్య, జయకృష్ణ,
జగ్గారావు, మణికుమార్
శిరోజాలంకరణ : తాతారావు, సరోజ
స్టంట్స్ : సత్తిబాబు
ఎడిటింగ్ : A.S. తంగవేలు
డైరెక్టర్ ఆఫ్ సౌండ్ : T. S. రంగస్వామి
ప్రొసెస్సింగు : K. భరతన్ (శారదా లేబొరేటరీ)
ప్రెస్ రిలేషన్ : 'విద్యావిశారద' గోటేటి
స్టిల్సు : B. ఆనందరావు
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : నాగయ్యనాయుడు
,, సహాయకులు : జోగారావు, వెంకటేశ్వరరావు
స్టూడియో : శారద
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: B. జనార్ధన్‌రావు (S.I C A.)
అసోసియేట్ డైరెక్టర్సు : తోలేటి & శ్రీనివాస
అసిస్టెంటు డైరెక్టర్సు : కేశవకుమార్ &
రామసుబ్బారావు

పాటలు, కథ
దర్శకత్వం } : వి. వసంతకుమార రెడ్డి

నిర్మాతలు : శ్రీ విజయసారధి పిక్చర్స్ (ప్రయివేట్) లిమిటెడ్

Ramaraj Printers, Madras-33.